# సమాధి

శేషు అప్పారావు, Toronto, Canada

ఆ సూట్‌కేస్ సర్దడం అన్నిపనుల్లోకీ కష్టం అయింది సుజాతకు. ఎన్నో రోజులుగా సర్దడం వాయిదా వేస్తున్నా ఇక తప్పలేదు. పెళ్ళినాటి వస్తువులన్నీ ఆ పెట్టెలో పదిలంగా ఉన్నాయి. ఒక వైపు సరికొత్తగా మెరుస్తున్న పట్టుచీరల దొంతర. కొన్ని ప్రాణస్నేహితులు తమకిద్దరికీ ఇచ్చిన చిన్నచిన్న విలువ కట్టలేని కానుకలు. గౌరీ పూజకని అమ్మ కొత్తగా చేయించిన వెండి కుందెల జత మిలమిలా మెరుస్తోంది. మధూ సుజాతల మధుపర్కాలు...మధు వేసుకున్న జంధ్యం, మధుపర్కం బట్టలను చేతుల్లోకి తీసుకుంది సుజాత. గోధుమరంగు నేతచీరకు వెండి అంచు, ఎంతో అందంగా వుంది. అది తనూ మధూ స్పెషల్‌గా వెళ్ళి సెలెక్ట్ చేసుకుని కొన్న చీర! ఆ చీరమడతల్లోంచి జారిపడింది ఒక మడత పెట్టి వున్న కాయితం.

ఆ కాగితం ఒకప్పుడు తనకు అత్యంతప్రియమైనది. ఆ కాగితం మడతలు విప్పిచూసింది. ఆమెచేతులు కొద్దిగా కంపించాయి. ఆమెకళ్ళల్లో ఒక కన్నీటితెర వచ్చివాలింది.

'నీ కురుల్లో మల్లెల సిరులనీ
నీ బుగ్గల్లో కెంపులనీ
నీ కళ్ళల్లో తళుకులనీ
నీ వయ్యారపు ఒంపులనీ
నా సొంతం చేసేదెప్పుడు?'
— మధు

చదువుకునేరోజుల్లో ఎంత చిలిపిగా, రొమాంటిక్‌గా వుండేవాడు మధు. సుజాత హృదయం బాధతో విలవిల్లాడింది. సూట్‌కేస్‌లో వెనుకపాకెట్‌లో వున్న ఫొటోని చేతుల్లోకి తీసుకుంది. తనూ, మధూ తలంబ్రాలు పోసుకుంటున్న ఘట్టం. మధుపోసిన తలంబ్రాలు ఒక పల్చటితెరలా తనముఖం చుట్టూవున్నాయి. ఇద్దరూ ఒకళ్ళకళ్ళల్లోకి మరొకరు చూసుకుంటున్నారు. మొత్తం అన్నీ పెళ్ళిఫొటోల్లోకి ఆ ఫొటో ఎంతోనచ్చింది.

చాలారోజులవరకూ ఆ ఫొటో తన డ్రెస్సర్‌పైనే వుండేది. మధు ఈ మధ్యకాలంలో ధ్వంసం చేయగా మిగిలిన వస్తువుల్లో అదొకటి. జ్ఞాపకాల భారంతో ఆమెగుండె బరువైంది. విరక్తితో కూడిన ఒక చిరునవ్వు ఆమె పెదాలమీద విరిసింది.

మధూ, తనూ ప్రేమించి పెళ్ళిచేసుకున్నారు. కోటి ఆశలతో జీవితాన్ని నందనవనం చేసుకోవాలని అనుకున్నారు. కానీ పరిస్థితులు తారుమారయ్యాయి. పెట్టెని సర్దడంమానేసి క్లోజెట్‌లో చీరలుసర్దడానికి వెళ్ళింది సుజాత.

* * * * * * * * * * *

ఆ చీరల్లో చాలామటుకు మధుకొన్నవేను! వనకన్యలా వుంటావంటూ ఆకుపచ్చని చీర కొనేవాడు. శాంతిదూతవూ, పాలవెన్నెలవీ అంటూ తెల్లనిచీర కొనేవాడు. ఎప్పుడు మంచి చీర కట్టుకుని అందంగా తయారైనా "నువ్వు మహారాణివి", " నేను మహారాజుని" అనేవాడుమధు.

అతనిమనస్సునీ, ప్రేమనీ తను శంకించలేదు. కానీ...ఆ మనిషిలోని ద్వంద్వప్రకృతి తను సహించలేకపోయింది. తనూ, మధూ కెనడారాకుండా ఇండియాలోనే వుండిపోతే బాగుండేదేమో! పరిస్థితులు ఇంత విషమించివుండేవికాదేమో! ఎవరుమటుకు ఏమనిచెప్పగలరు? నుదుటి వ్రాత ఇలాగుంటే, ఇండియాలో వుంటేమటుకు ఇలాంటి పరిస్థితి సంభవించకుండా వుందా?

మధూ తాగనప్పుడు తనలోతనే కుమిలిపోయేవాడు. తాగినప్పుడు చీరలుచించీ, భార్యను కొట్టీ, నానాగోలాచేసేవాడు. ఎన్నివిధాల ప్రయత్నించినా తను ఏమీచెయ్యలేకపోయింది. ఇండియాలో వున్నప్పుడు ఎప్పుడైనా సరదాకి తాగేవాడు. మధు ఆవిషయం పెళ్ళికిముందే చాలా 'సిన్సియర్' గా తనకు చెప్పాడు. ఇలా అతను ఆల్కహాలిక్‌గా మారిపోతాడనీ, తన వివాహం విచ్ఛిన్నం అవుతుందనీ ఎప్పుడూ అనుకోలేదు. అక్కా, బావా స్పాన్సర్ చెయ్యడంతో తామిద్దరూ కెనడా వచ్చారు. భవిష్యత్తు ఎంతోమనోహరంగా వుంటుందని ఊహించారు. అప్పటికే ఇక్కడ ఉద్యోగం దొరకటం కష్టమయింది. అదృష్టవశాత్తూ తనకు ఉద్యోగందొరికింది. అక్కా, బావల మీద ఆధారపడక్కరలేదు కదా! అని తను సంతోషించింది. వేరే ఎపార్ట్‌మెంట్ తీసుకుని కాపురంపెట్టారు.

మధుకి ఏవుద్యోగం నచ్చేదికాదు. అసలు ఏదో ఒకఉద్యోగం దొరకడమే...మహాభాగ్యం అనుకోవటంపోయి ప్రతిదానికీ వంకలుపెట్టేవాడు. తను అటు ఉద్యోగానికివెళ్ళగానే, ఇటు బాటిల్ పట్టుకుని ఇంట్లో సెటిలయ్యేవాడు. తనకి ఉద్యోగంలేకపోవడం, భార్య ఉద్యోగం చెయ్యడంతో అతనిలో ఒకవిధమైన ఇన్‌ఫీరియారిటీకాంప్లెక్స్ మొదలయింది.

'తనకి ఉద్యోగంలేని కారణంగా భార్య తననిగౌరవించదు' అన్నది మధు ఆల్కహాలికవ్వడానికి పునాదిరాయి. తనకు నచ్చని ప్రతివిషయానికీ తాగుడు ఒక సొల్యూషన్‌లాగ భావించేవాడు. తను డబ్బివ్వడానికి నిరాకరించినప్పుడు తనని కొట్టడం, నానాగలభా చేసి, చుట్టుపక్కల వాళ్ళకు తమఇల్లు ఒక సెంటరాఫ్ ఎట్రాక్షన్‌లా చెయ్యడం మొదలుపెట్టాడు. నలుగురి ముందూ పరువునిలబెట్టుకోవాలనేనా తను తాగకూడదని అతనికితెలుసు. ఒక పూర్తి అనామకుడితో తను కాపురంచేస్తున్నట్లే ఫీలవ్వసాగింది తను. తనకి తెలిసిన, తను ప్రేమించిన మధూని ఏదోదయ్యం ఆవహించింది. మళ్ళీ మధు తెలివిగావున్న కొద్దిసేపట్లో తనంటే ప్రేమ వ్యక్తపరిచేవాడు. తనప్రవర్తనకు సిగ్గుపడేవాడు. రెండురకాల ప్రవృత్తులున్నమనిషితో బ్రతకడం చాలాకష్టమైంది. అక్కా, బావ ఏమీచెయ్యలేకపోయారు.

"ఇక్కడికి అనవసరంగా తీసుకువచ్చాం. మంచి భవిష్యత్తు మాట ఎలా వున్నా, జీవితం సర్వ నాశనమైంది." అని వాపోయారు.

తన చదువు, తెలివితో మధుని మామూలుమనిషిని చెయ్యాలని అనుకుంది. తను సోషల్ వర్కర్స్‌నీ, ఫేమిలీకౌన్సిలర్స్‌నీ, అందరినీ కలిసి తనకొచ్చిన కష్టం చెప్పుకుంది. "సరదాగా ఎప్పుడైనా త్రాగడం వేరు. తన కర్తవ్యం మరచిపోయి, రోజంతా త్రాగుతూ, అయినవాళ్ళని నిర్లక్షంచేస్తున్న మధు ఆల్కహాలిక్. అన్ని జబ్బుల్లాగే దానికీ డాక్టర్ల ట్రీట్‌మెంట్ కావాలి. 'ఆల్కహాలిక్ ఎనానిమస్'లో చేరితే మీకుతగిన సపోర్ట్ లభిస్తుంది" అని చెప్పారు. తన పోరుమీద అక్కడికి వెళ్ళడానికి ఒప్పుకున్నాడు మధూ. కానీ...మరునాడే మళ్ళీ మనసుమార్చుకున్నాడు. తనకింక ఓపిక నశించింది. రోజురోజుకీ ఘర్షణ పెరిగింది. తరవాత కొన్నిరోజులు సెపరేట్ అయ్యారు.

చివరకి డివోర్స్ అయ్యింది. అన్నీ ఒకదానివెంబడి మరొకటి వేగంగా జరిగిపోయాయి. మధూ కెనేడియన్ గవర్నమెంటిచ్చే వెల్‌ఫేర్‌మీద బ్రతుకుతున్నాడు. అసలు ఈ ఊళ్ళో ఉన్నాడోలేదో కూడా తెలీదు.

తనుమాత్రం జ్ఞాపకాలభారంతో కృంగిపోతూ, ఓడిపోయినట్లుగా ఫీల్ అవుతోంది. తన చదువూ, తెలివీ ఏమీకూడా తనజీవితాన్ని చక్కపరచుకోవడానికి ఉపయోగపడలేదు. మధూ వెడుతూ... తన బట్టలుతప్పించి ఏమీ తీసుకెళ్ళలేదు. తనుమటుకు ఈ ఎపార్ట్‌మెంట్‌లోనే మిగిలిపోయింది. కొత్తదంపతులుగా కోటికలలతో కాపురం పెట్టారు. ఆ ఇంట్లో సంతోషం ఎక్కువకాలం నిలువలేదు. జీవితం ఊహించని మలుపుతిరిగింది.

* * * * * * * * * * *


చీరకొంగుతో కళ్ళు తుడుచుకుంటూ కిటికీలోంచి బయటకుచూసింది సుజాత. ఇరవయ్యవ అంతస్తునుండి కార్లన్నీ చీమలబారుల్లా కనిపిస్తున్నాయి. వేగంగా గాలివీచడంతో చెట్లన్నీ ఊగుతున్నాయి. సుజాతమనస్సులాగే బయటవాతావరణం అల్లకల్లోలంగా వుంది.

తలుపులోంచి పేపరుపడిన చప్పుడుకి ఆలోచనలుమాని వెళ్ళి పేపరుతీసుకుంది సుజాత. తనకి అత్యంతప్రియమైన యాన్ లాండర్స్ కాలమ్‌కోసం చూసింది. ఎవరో తనలాంటి పరిస్థితిలోనే వుండి జ్ఞాపకాల నీడిలో కృంగి కృశించిపోతున్న ఒకవనితకు సలహా ఇస్తూ ఇలా వ్రాసింది.

"ఒక పదిరోజులపాటు అన్నీ తలచుకుని
తనివితీరా ఏడు. ఆ తరవాత ఆ జ్ఞాపకాలు
కలిగించే వస్తువులన్నీ కంటికి కనపడకుండా చేసుకో
నీవున్న పరిసరాలను విడిచివెళ్ళిపో.
పాత జీవితానికీ, పాత జ్ఞాపకాలకీ సమాధికట్టి
కొత్తజీవితం ప్రారంభించడానికి ప్రతిజ్ఞకట్టు.
ఒక్క వ్యక్తి కృషితోనే ఏవివాహం నిలబడదు."

ఏదో కర్తవ్యం గోచరించినట్లుగా అనిపించింది సుజాతకు. గబగబా తనకు ాధకలిగించే వస్తువులన్నిటినీ ఒక బ్యాగ్‌లో వేసి పడేయడానికి నిశ్చ-యించుకుంది సుజాత. పాత జ్ఞాపకాలకి 'సమాధి' కట్టి, ధైర్యంతో ొత్తజీవితాన్ని ప్రారంభించాలని ధృడనిశ్చయానికి వచ్చింది

....... (అయిపోయిందా???)




# భూతదయాసదయా

మాండ్ — మిశ్ర (ఆది)

భూతదయాసదయా దయార్ద్రహృదయా
భారము నీదయా...నా భారము నీదయా...
/భూతదయా/

కోరికె బంధము...మనసే బంధము
అన్నీ బంధములే...అన్నీ బంధములే
/భూతదయా/

ఏది పుణ్యము...ఏది పాపము
అన్నీ బంధములే ద్వంద్వములన్నీ బంధములే
/భూతదయా/

దేహము నేనా...దేహిని నేనా
సందియమాయెనే నే బందీనైతినే...
/ భూతదయా/

'నేను' 'నాది' అనెడి మోహము
వీడనెలేదయా...బాబా...వీడనెలేదయా
/భూతదయా/

ఏ విధముగా నిను చేరగలనో
ఎన్నడు నిను నే చేరగలనో
తెన్ను తెలియదయా
దయామయ
దారి ఏదయా... /భూతదయా/

మంత్రవాది శ్రీరామమూర్తి
*Edison, NJ*


## FIND OUT SOMETHING YOU'VE NEVER KNOWN ABOUT YOUR MUTUAL FUNDS: HOW THEY'VE DONE FOR YOU.

Our new Mutual Fund Evaluation Service can show you how your mutual funds are *really* doing. Just answer a few questions about your funds, and you'll receive a personalized report revealing your approximate rate of return, including the effect of every transaction. It's something you won't find on most mutual fund statements. Or learn from any other single source.

Our objective month-end data (from CDA Investment Technologies, Inc.) will also show you whether you're exposed to more risk than you'd like—or less than you're willing to take.

The service covers over 2100 funds. And it's free. Call the number below and ask for your personalized evaluation.

**CALL (800) 457 - 5646**

**SHEARSON LEHMAN BROTHERS**

You can get there from here.℠

AMERICAN EXPRESS

Evaluations may be prepared only for current shareholders of a registered mutual fund. ©1992 Shearson Lehman Brothers Inc. Member SIPC.